అనువాదకథ



# నెయ్యి పాయసం

**మూలం: మాధవీ కుట్టి**
**అనుసృజన: ప్రసేన్**

**అ**తడ్ని నాన్న అనే అందాం!

భార్య అంత్యక్రియలు ముగించి, బంధుమిత్రుల స్వాంతన వచనాలకు కృతజ్ఞతలు తెలిపి రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఇంటికి వచ్చే అతడిని ఆ ముగ్గురు పిల్లలూ నాన్నా అనే పిలుస్తారు. అతని అసలు సిసలైన విలువ, ప్రాముఖ్యత తెలిసింది కూడా బహుశా ఆ ముగ్గురికి మాత్రమే కావచ్చు.

బస్సులో బోలెడంత మంది అపరిచితుల మధ్య కూచుని అతను ఆ పాడు రోజులని క్షణక్షణం గుర్తు చేసుకున్నాడు. ఇవాళ సోమవారమనే సంగతి గుర్తుందా? ఇంకా దుప్పట్లో ముసుగుతన్ని పడుకున్నారు అని ఆమె ముగ్గురు పిల్లల్ని అరుస్తున్న సుప్రభాతంతో ఉదయం మొదలైంది. పెద్దబ్బాయి ఉన్నిని నిద్రలేపి ఆమె వంటింట్లోకి నడిచింది. ఓ పెద్ద కప్పులో కాఫీ తీసుకుని అతనికి తెచ్చిచ్చింది. ఆ తరువాతేం జరిగింది? గుర్తుంచుకో దగిందేమైనా జరిగిందా? ఆమె ఇంకా ఏమంది? ఎంత వెనక్కెళ్ళినా గుర్తుకు రావడంలేదు. ఇవాళ సోమవారం, గుర్తుందా అన్న మాటొక్కటే అతని ఆలోచనల్లో చిక్కుబడింది. అతడు ఆ వాక్యాన్ని మౌనంగా మళ్ళీ మళ్ళీ అనుకున్నాడు. వేదనాదంలా ఆ వాక్యాన్ని మంత్రోచ్చారణ చేశాడు. మనసులో మళ్ళీ మళ్ళీ ఆ వాక్యాన్ని మరిచిపోతే ఆమెను కోల్పోవడం భరించలేనంత భారమవుతుందేమోనన్న భయం అతడ్ని పీడిస్తోంది. పొద్దున రోజులాగానే అతడు పిల్లల్ని బడికి తీసుకెళ్ళాడు. ముగ్గురికి అన్నం కట్టి రాతెండి క్యారేజిలను కూడా ఆమె రోజులాగానే ఇచ్చింది. అప్పుడు ఆమె బుగ్గలు పసుపు రంగులో మెరుస్తున్నాయి రోజులాగానే.



ఆఫీసుకు చేరుకున్న క్షణం నుండి అతడామె గురించి ఆలోచించడం మానేసాడు. ఆమెను అతను తన తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నాడు. వాళ్ళు ఓ పట్టాన ఒప్పుకోలేదు. రెండేళ్ళపాటు అన్నీ గొడవలే. అయినా తన నిర్ణయం పట్ల అతనెప్పుడూ పశ్చాత్తాపపడలేదు. సంసారాల్లో సాధారణంగా ఉండే చిన్నచిన్న ఒడిదుడుకులే చాలా వచ్చి వెళ్ళాయి. పిల్లల అనారోగ్యం, చెల్లించని నెలవారీ బిల్లులు, రావాల్సి ఉండీ రాని ప్రమోషన్లు... ఏనాడూ ఆమె తన అసంతృప్తినీ, కోపాన్ని ప్రదర్శించలేదు. రాన్రాను ఆమె తనపట్ల తాను స్పృహ కోల్పోయింది. రూపం పట్ల ధ్యాసే ఉండేది కాదు. ఆమె నవ్విన సందర్భాలు చాలా


## రచయిత్రి మాధవీ కుట్టి గురించి..

**క**మలాదాస్ ఆంగ్లంలో రాసిన కవిత్వానికి మాత్రమే తన అసలు పేరుని ఇస్తుంది. తన మళయాళ రచనలను ఆమె తన అమ్మ పేరైన మాధవి కుట్టి అనే కలం పేరుతోనే చేస్తుంది. కమలాదాస్ తల్లి 'బాలామణి అమ్మ' కూడా ప్రముఖ కవయిత్రే. " నిజానికి మా అమ్మ కవయిత్రి కాకపోయి ఉంటే నేనసలు అక్షరాల జోలికి వెళ్ళేదాన్నే కాను..." అని కమలాదాస్ ఓ సందర్భంలో చెప్పింది కూడా. 'అమ్మ ఏ విధంగానైతే పరుపుమీద పడుకుని రోజంతా కవిత్వం రాస్తూ ఉండేదో అలానే నేను కూడా అనుకరించడం వల్లనే కవిత్వం రాశాను' అని కమలాదాస్ తన ఆత్మకథ 'మై స్టోరీ'లో చెప్పుకుంది. మాధవి కుట్టి రచనల్లో కనపడే అమ్మమ్మ ఇల్లు ఆమె కలలకు ప్రతిబింబమే. ఆ ఇల్లే మాధవికుట్టి సంచలనాత్మక పద్యం 'హాట్ నూన్ ఇన్ మలబార్'కు నేపథ్యం. తనను రోజుకింత చొప్పున హత్య చేసే నిర్జీవమైన 'ఫ్లాట్'లోని చదువుల గదిలో కూచుని రాసుకోవడం కంటే ఊహాజనిత అమ్మమ్మ ఇంట్లో కూచుని కవిత్వం రాసుకోవడమే మాధవీకుట్టికి ఇష్టం. అలా ఎంతో కవిత్వం, ఎన్నో కథలు ఆమె రాసింది. కథలన్నీ మాధవీకుట్టి పేరుతో అచ్చయ్యాయి. ఆమె రాసిన కథ 'నీ పాయసం' **1986**లో అచ్చయింది. తన మళయాళ కథను మాధవీకుట్టి ఆంగ్లంలోకి తానే అనువదించుకుంది. నీ పాయసం అంటే తెలుగులో నెయ్యి పాయసం.

తక్కువ. అయినాసరే పొరుగింటి వాళ్ళు ఆమెను అందగత్తెగానే లెక్కించారు. ఆమె దేహఛాయపట్ల అతను గర్వంగా ఫీలయ్యేవాడు. వాళ్ళిద్దరికి ఒకరంటే ఒకరికి విపరీతమైన ప్రేమ. ఉన్ని ఇంట్లోని వస్తువులన్నింటినీ విడగొట్టి మళ్ళీ కలిపేందుకు ప్రయత్నిస్తున్నందుకు కాదు గానీ వాళ్ళు ఉన్నిని ఇంజనీర్ చేయాలనే అనుకున్నారు. రెండోవాడు బాలన్ మంచి డాక్టరవుతాడనే అనుకునే వారు. బాలన్‌లో దయా గుణం ఎక్కువ కనపడేది. ఓమారు ఓ గాయపడ్డ పక్షికి బాలన్ కంటి చుక్కల మందుతో చికిత్స చేసి నయం చేశాడు. ఇంట్లో కరెంటు పోయినపుడు కూడా ధైర్యంగా ఉండే మూడోవాడు రాజన్ సైనికుడవుతాడనుకునేవారు.

నిజంగా వాళ్ళంతా కలిసికట్టుగా అందమైన భవిష్యత్తును ఒక కలగా కన్నారు.

వాళ్ళు ఓ దిగువ మధ్య తరగతి జనం ఉండే కాలనీలో అద్దెకుండేవారు. తన ఇంటి గుమ్మాలకు, కిటికీలకు కర్టెన్లు వేళ్ళాడదీస్తే ఆ గొప్పతనం వీధిలోని తోటివాళ్ళ పేదరికాన్ని బాధపెడుతుందేమోనని ఆమె ఆలోచన మానుకుంది. కిటికీ అంచు మీద ఓ కుండీలో గులాబి మొక్కను మాత్రం పెంచింది. రోజూ ఉదయాన్నే నీరుపోసినా ఆ మొక్క మాత్రం పూలు పూయడానికి మొరాయించేది. వంటగదిలో చెంచాలను, గరిటలను ఆమె జేగురు రంగు గోడలకు తగిలించేది. ప్రతి రోజూ ఇత్తడి వంట సామాన్లను ఆమె చింత పండుతో తోమి బంగారంలా మెరిపించేది. రాత్రిపూట భోజనానికి ఇంట్లో అందరికి రొట్టెలు చేసేప్పుడు ఆమె స్టౌవ్ ఎదురుగా ఓ పీట వేసుకుని దానిమీద కూర్చునేది.



ఊదుస్తూ ఊదుస్తూనే ఆమె పడిపోయి నిర్జీవంగా మారిపోతుందని, చెప్పనైనా చెప్పకుండానే వెళ్ళి పోతుందని! నిజం! ఆమె తన కట్టుబానిస బాధ్యతల నుంచి తనను తాను విముక్తం చేసుకుంది. అతనికి ఆమె స్వేచ్ఛపట్ల ఇప్పుడు ఈర్ష్యగా ఉంది.

అతను బస్సు దిగుతుంటే మోకాలు నొప్పనిపించింది. నాకు కీళ్ళ నొప్పులు వచ్చేస్తున్నాయా అని అతను ఆశ్చర్యపోయాడు. అతనికి తల్లిలేని ముగ్గురు పిల్లలు గుర్తొచ్చారు. ఉన్నట్టుండి అతని కళ్ళల్లో నీళ్ళుబికాయి. ఇంటివైపు నడిచాడు. అతడేనాడూ రుమాలు వాడలేదు.

పిల్లలు నిద్రపోయి ఉంటారా? వాళ్ళేమైనా తిన్నారో, లేదో? చావును తెలుసుకోగలిగేంత పెద్దవాళ్ళు కారు వాళ్ళు. ఆమె మృతదేహాన్ని టాక్సీలోకి ఎక్కించేందుకు అతడు ఎత్తుకున్నప్పుడు ఉన్ని భావ రహితంగా చూస్తున్నాడు. అప్పుడు ఉన్ని పెద్దగా ఏడ్చాడు. ఉన్ని ఏడ్చింది తను టాక్సీ ఎక్కడం కుదరదని తెలిసి మాత్రమే. మృత్యువు ఎంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తుందో వాళ్ళకు తెలియదు. నిజానికి వాళ్ళ వరకూ ఎందుకు అతడు మాత్రం దీన్ని ఊహించాడా! ఓ సాయంత్రం "ఊదుస్తూ ఊదుస్తూనే ఆమె పడిపోయి నిర్జీవంగా మారిపోతుందని, చెప్పనైనా చెప్పకుండానే వెళ్ళిపోతుందని! నిజం! ఆమె తన కట్టుబానిస బాధ్యతల నుంచి తనను తాను విముక్తం చేసుకుంది. అతనికి ఆమె స్వేచ్ఛపట్ల ఇప్పుడు ఈర్ష్యగాఉంది. ఇప్పుడతను పసికందులతో మిగిలిపోయాడు. ఇప్పుడు వారి భారం అతనిదే.

పక్కనే చీపురుకట్ట, సగం తెరిచిన నోరు, అస్తవ్యస్తంగా చీరె, నిర్జీవంగా చాచిన చేతులతో పడి వున్న ఆమెను చూసిన క్షణాన తాను ఎంత వణికిపోయిందీ అతడు గుర్తు తెచ్చుకున్నాడు. ముందు అతను ఆమె కాళ్ళమీద చీర సవరించాడు. ఆమె గుండె దగ్గర చెవి ఆనించి చప్పుడు కోసం వెతికాడు. అతనికి తన గుండె చప్పుడు మాత్రమే భయంకరంగా వినిపించింది. ఆమె చనిపోయిందా? అతడు తననుతాను ప్రశ్నించుకున్నాడు. ఆసుపత్రిలో డాక్టరు ఆమె చనిపోయి రెండు గంటలైందని చెప్పాడు. ఆ క్షణంలో ఆమెపట్ల అతనికి ఓ అర్థంపర్థంలేని ద్వేషం కలిగింది. తన భార్యను అతను కసిగా తిట్టుకున్నాడు. ఆమె ఇలా ఎలా చేయగలిగింది. నేను పిల్లలకు స్నానం ఎలా పోస్తాను! పొద్దున్నే అన్నం వండి కేరేజిలు సిద్ధం చేసి వాళ్ళను బడికెలా పంపుతాను? వాళ్ళకు ఒంట్లో నలతగా ఉన్నప్పుడు సేవలు చేస్తానా? సాధ్యంకాదు! ఒంటరిగా వాళ్ళను సాకటం నావల్లకాదు!

నాభార్య చనిపోయింది! తనతోతాను చెప్పుకున్నాడు. ఎందుకో అది నమ్మబుద్ధి కాలేదు. 'నాభార్య గుండె నొప్పితో చనిపోయింది. కావున అన్ని వ్యవహారాలు చక్కబరుచుకునేందుకుగాను నాకు వారం రోజులు సెలవు మంజూరు చేయగలరని ప్రార్థన అని పెట్టే సెలవు వెంటనే మంజూరవుతుంది. భార్య ఒంట్లో బాగోలేకపోవడం కాదు. ఆమె మరణించింది.

బాస్ తన ఎ.సి.గదిలోకి పిలిచి విచారం కూడా వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఐయామ్ సారీ ? నేను మీకేం చేయగలనో చెప్పు, అత్యవసర నిధి నుంచి లోనేవైనా ఇప్పించనా? అని అననూ వచ్చు. కానీ ఆ బాస్ నా భార్యని ఎప్పుడూ చూడలేదు. ఆమె గొప్పదనం, హుందాతనం, చక్కదనం, ఆమె మేనిరంగు బాస్‌కు తెలియదు.

అతడికి జరిగినదంతా తలచుకుంటూంటే వణుకొస్తోంది. బతుకులో అందాన్నే కోల్పోయినట్టుంది.

ఇంట్లోకి కాలుపెట్టగానే చిన్నవాడు పరిగెత్తుకుంటూ వచ్చి కాళ్ళు చుట్టేసుకున్నాడు. అమ్మనెందుకు తీసుకురాలేదని ప్రశ్న. నీతో అమ్మ ఎందుకు రాలేదు? పెద్దాడి సందేహం. పదేళ్ళ పసివాడు జరిగిందంతా ఇంత తొందరగా ఎలా మరిచిపోయాడు. నిర్జీవంగా కార్లోకి ఎక్కించిన దేహం గంటలలో ఇంటికి నడుచుకుంటూ వస్తుందని ఎలా ఊహిస్తున్నాడు. అతడికి అసహనంతో కూడిన కోపం వచ్చింది. చీకటిగా ఉన్న వంటింట్లోకి వెళ్ళి లైటు వేశాడు.

'బాలన్ నిద్రపోయాడు' చెప్పాడు ఉన్ని

'పడుకోనీ? నేను నీకు అన్నం పెడతాను'

పక్కన ఉన్న గిన్నెల మీద మూతలను తీసి చూసాడు. చనిపోయేముందు ఆమె కుటుంబానికి రాత్రికి సరిపడా వంట చేసింది. చపాతీలున్నాయి. నంజుకోవడానికి పప్పుకూర ఉంది. గాజుగిన్నెలో పెరుగుంచింది. మరో చిన్న గిన్నెలో నెయ్యిపాయసం కూడా ఉంది. ప్రతి ఆదివారం పిల్లలకోసం ఆమె నెయ్యి పాయసం వండుతుంది. అన్నంలో బెల్లం, నెయ్యి వేసి ఆమె చేసే నెయ్యి పాయసం పిల్లలకు బాగా ఇష్టం. మృత్యువు ముట్టుకున్న భోజనాన్ని పిల్లలకు పెట్టడం మంచిది కాదేమో ననుకున్నాడతను.

'భోజనం చల్లారిపోయింది. నేను మీకు మళ్ళీ వేడిగా చేసి పెడతాను' అన్నాడు పిల్లలతో.

"ఊహూ... మేం అమ్మ చేసిన పాయసం తింటాం' అన్నారిద్దరూ పాయసం తింటూ చేతివేళ్ళను నాలికతో నాకుతూ.

చిన్నవాడు 'మన అమ్మ పాయసం బాగా చేస్తుంది. ఇది భలేగుంది' అన్నాడు.

'అవును అమ్మ ప్రపంచంలోకెల్లా మంచి వంటగత్తె' అన్నాడు ఉన్ని. ●